# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

–జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:– 9705770909 సంప్రదించండి.



సంచిక : 5 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 6-4 -2025 | వెల : .రూ. 5.00


# గచ్చిబౌలి భూముల పై దుష్ప్రచారం



- ఉన్నవి లేనట్లు,లేనివి ఉన్నట్లు గా వీడియోలు ఫొటోలు సృష్టించి విస్తృతంగా ప్రచారం
- అటవీ జంతువులకు ప్రాణహాని జరిగినట్లు చిత్రీకరణ
- ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

**కావాలనే ఫేక్ వీడియోల సృష్టి**



హైదరాబాద్, ఏప్రిల్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)
హైదరాబాద్ యూనివర్సిటీ భూములను లాక్కున్నట్లుగా సోషల్ మీడియా నెట్ వర్క్ కృత్రిమంగా వివాదం సృష్టించటం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించి కోర్టులో ఉన్న కేసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

-మిగతా 2 లో




## ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం

- మిత్ర విభూషణ్ ఇచ్చి సత్కరించిన అనురకుమార డిసనాయక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్) త
శ్రీలంక అత్యున్నత పురస్కారం మిత్ర విభూషణ్‌ను ప్రధాని మోదీ అందుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు అనుర కుమార డిసనాయక.. ఆ అవార్డుతో శనివారం మోదీని సన్మానించారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ కీలక పాత్ర పోషించినట్లు శ్రీలంక అధ్యక్షుడు తెలిపారు. శ్రీలంకలో అత్యున్నత పౌర పురస్కారం అయిన మిత్ర విభూషణ్ అవార్డును 2008లో ప్రారంభించారు. ఆ నాటి

-మిగతా 2 లో



## తుదిదశకు మావోయిస్టుల ఏరివేత

**2026 మార్చి నాటికి పూర్తి చేస్తాం: అమిత్ షా**

రాయ్‌పూర్, ఏప్రిల్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)
2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్టుల నుంచి విడిపిస్తామని మరోసారి కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. బస్తర్ పాండు కార్యక్రమంలో జరిగిన సభలో షా ప్రసంగిస్తూ.. బస్తర్‌లో మావోయిజం అంతమయ్యే దశలో ఉందని, వచ్చే ఏడాది నాటికి భారతదేశంలో 'లాల్ ఆతంక్'

-మిగతా 2 లో





## వక్ఫ్ తరవాత క్రిష్టియన్లు టార్గెట్

- కాథలిక్ చర్చిల ఆస్తీ పై ఆర్ఎస్ఎస్ కన్ను
- సమిష్టి ఎదుర్కోవాల్సిందే : రాహుల్ ట్వీట్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)
వక్ఫ్ బిల్లు తరవాత ఇప్పుడుప్రభుత్వం దృష్టి క్రిష్టియన్ మైనార్టీలపై పడిందని కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. క్రైస్త్రవ మతమే ఆర్ఎస్ఎస్ తదుపరి టార్గెట్ అని

-మిగతా 2 లో

## చేతగాని పాలనతో తెలంగాణ అగాథం



- బీఆర్ఎస్‌కు ఉన్న కమిట్‌మెంట్ మరే పార్టీకి లేదు
- ఉద్యమస్ఫూర్తితో తెలంగాణను అగ్రగామిగా నిలిపాం
- రజతోత్సవ సభపై నేతలో చర్చలో కేసీఆర్

గజ్వేల్, ఏప్రిల్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)
తెలంగాణలో పాలన చేతకాక కాంగ్రెస్ రాష్ట్రాన్ని అగాధంలోకి నెట్టిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. తెలంగాణ బాగోగులపై బీఆర్ఎస్‌కు ఉన్న ఆవేదన మరో పార్టీకి లేదని కేసీఆర్ తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన ఉద్యమ స్ఫూర్తి బీఆర్ఎస్ సొంతమని, దశాబ్దాలుగా పోరాటం చేసిన నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయిన తెలంగాణ సమాజానికి స్వరాష్ట్ర చైతన్యాన్ని, స్ఫూర్తిని నింపామన్నారు. రాష్ట్ర సాధనకు శాంతియుత

-మిగతా 2 లో



## రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యం

- జపాన్‌లో వారం రోజుల పర్యటన
- 15నుంచి సీఎం రేవంత్ బృందం పర్యటన ఖరారు

హైదరాబాద్
రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు రప్పించడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి మరోమారు విదేశీ పర్యటనకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి జపాన్ టూర్ షెడ్యూల్ దాదాపు ఖరాయ్యింది. ఏప్రిల్ 15వ తేదీ నుంచి సిఎం రేవంత్‌రెడ్డి జపాన్‌లో పర్యటించనున్నారు.

-మిగతా 2 లో



## శ్రీరామనవమి వేడుకలకు అయోధ్య ముస్తాబు

- నేడు శ్రీరామ నవమి
- నేడు బాలరాముడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు
- నాలుగు నిమిషాలపాటు బాల రాముడికి సూర్య తిలకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)
శ్రీరామ నవమి వేడుకలకు ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య ముస్తాబవుతోంది. అక్కడ నూతనంగా నిర్మించిన రామ మందిరాన్ని ఆలయ అధికారులు సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆదివారం నవమి సందర్భంగా ఆలయంలో బాల రాముడికి ప్రత్యేకంగా అభిషేకాలు, పూజలు నిర్వహించనున్నారు. అంతేకాదు మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో సూర్య తిలకం దిద్దనున్నారు.

-మిగతా 2 లో



## అభివృద్ధిని ఆకాంక్షించే వారు బీజేపీకి ఓటేయ్యండి

- ఈసారి ఎంఐఎం కోటలు బద్దలు కోడతాం
- ఎంఐఎంను పెంచిపోషించిన కాంగ్రెస్, బీఆర్ఎస్
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)
తమకు సంఖ్యా బలం లేదని అందరూ అంటున్నారని.. కానీ అభివృద్ధిని ఆకాంక్షించే వారు బీజేపీకే ఓటు వేయబోతున్నారని బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

-మిగతా 2 లో




## రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం

- పారిశ్రామికవేత్తల చూపు తెలంగాణ వైపు
- పారిశ్రామికవేత్తల సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, ఏప్రిల్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)
రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ఎన్నో అనుకూలతలు ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఇండియా, లాటిన్ అమెరికా,

-మిగతా 2 లో

## కాంగ్రెస్, బీఆర్ఎస్‌లది ఫెవికాల్ బంధం



- అనేక సందర్భాల్లో బట్టబయలైన దోస్తీ
- బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఆరోపణ

హైదరాబాద్, ఏప్రిల్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)
తెలంగాణలో బీజేపీ ఒక్కటే ప్రజా సమస్యలపై పోరాటం చేస్తోందని, మిగతా పార్టీలన్నీ కాంగ్రెస్‌తో చేతులు కలిపాయని బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. పార్లమెంట్ వేదికగా ఆయా పార్టీల బంధం బయటపడిందని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ బయట తిట్టుకుంటూ ఎంఐఎంతో అంతర్గతంగా కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని

-మిగతా 2 లో

నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక
ఆదివారం 6 ఏప్రిల్ 2025

# గచ్చీబౌలి భూములపై దుష్ప్రచారం

(మొదటి తరువాయి)

మంత్రులు సీతక్క, పొంగులేటి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, టీ-జీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, అటవీ శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కంచె గచ్చిబౌలి లోని సర్వే నెంబర్ 25లో ఉన్న భూముల్లో గత 25 ఏండ్లుగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారు. ఐఎస్‌బీ తో పాటు గచ్చిబౌలి స్టేడియం, ఐఐఐటీ-, ప్రైవేటు బిల్డింగ్‌లు, రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు, హైదరాబాద్ యూనివర్సిటీ బిల్డింగ్ లను నిర్మించారు. వాటిని నిర్మించే టప్పుడు ఎలాంటి వివాదాలు, ఆందోళనలు జరగలేదని అధికారులు ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకువచ్చారు. అప్పుడు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ విధ్వంసం లాంటి వివాదాలు కూడా లేవన్నారు. అలాంటప్పుడు అదే సర్వే నెంబర్లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేసేటప్పుడు ఎందుకు వివాదాస్పదమైందని సమావేశంలో చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఉన్నవి లేనట్లు-, లేనివి ఉన్నట్లు-గా వీడియోలు, ఫొటోలు సృష్టించి కొందరు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయటంతో ఈ వివాదం జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాస్తవాలు వెల్లడించే లోగా అబద్ధాలు సోషల్ మీడియాలో జాతీయ స్థాయిలో వైరల్ కావటం ప్రభుత్వానికి సవాలుగా మారిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏకంగా నెమళ్లు ఏడ్చినట్లుగా ఆడియోలు, బుల్డోజర్లకు జింకలు గాయపడి పరుగులు తీస్తున్నట్లుగా ఫేక్ ఫొటోలు, వీడియోలు తయారు చేశారని పోలీసు అధికారులు సీఎంకు వివరించారు. వివిధ రంగాల్లో పేరొందిన ప్రముఖులు కూడా వాటినే నిజమని నమ్మి సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెట్టడంతో అబద్ధాలకు ఆజ్యం పోసినట్లయిందని అన్నారు. ఏకంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్ ఫ్ల్యుయెన్సర్ ధ్రువ్ రాఠీ, సినీ ప్రముఖులు జాన్ అబ్రహం, దియా మీర్జా, రవీనా ఠండన్ లాంటి వాళ్లందరూ ఏఐ ద్వారా సృష్టించిన ఫేక్ ఫొటోలు, వీడియోల పోస్టు చేసి సమాజానికి తప్పుడు సందేశం చేరవేశారని సమావేశంలో చర్చ జరిగింది. ఈ భూములపై మొట్ట మొదటగా ఫేక్ వీడియో పోస్ట్ చేసిన జర్నలిస్ట్ సుమిత్ జా కొద్ది సేపట్లోనే తన పోస్టును తొలిగించి క్షమాపణలు చెప్పారని, కానీ మిగతా ప్రముఖులెవరూ ఈ నిజాన్ని గుర్తించకుండా అదే ఫేక్ వీడియో ప్రచారం చేశారని అధికారులు అభిప్రాయపడ్డారు. కంచె గచ్చిబౌలిలో ఏఐ సృష్టించిన వివాదం ప్రజాస్వామ్య వ్యవస్థలకే పెను సవాలు విసిరిందని ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఇదే తీరుగా ఇండో పాక్, ఇండో చైనా సరిహద్దుల్లాంటి వివాదాలు, ఘర్షణలకు దారితీసే సున్నితమైన అంశాల్లో ఏఐతో ఫేక్ కంటెంట్ సృష్టిస్తే భవిష్యత్తుల్లో యుద్ధాలు జరిగే ప్రమాదముంటుందని చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తయారు చేసే ఫేక్ వీడియోలు, ఫొటోలు కరోనా వైరస్ ను మించిన మహమ్మారిలాంటివని ఈ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. సమాజాన్ని తప్పుదోవ పట్టించే ఏఐ ఫేక్ కం-టె-ంట్ తయారీపై విచారణకు ఆదేశించేలా రాష్ట్ర ప్రభుత్వం తరఫున కోర్టుకు విజ్ఞప్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలో సైబర్ క్రైమ్ విభాగాన్ని బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# చేతగాని పాలనతో తెలంగాణ అగాథం

(మొదటి తరువాయి)

పఃతాలో పోరాటాలు నడిపిన ఘన చరిత్ర బీఆర్ఎస్‌ది అని చెప్పారు. తొమ్మిదిన్నరేండ్లు జనరంజకంగా పాలించి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభ నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల ముఖ్య నేతలతో పార్టీ అధినేత కే చంద్రశేఖర్ రావు అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఎర్రవెల్లిలో నివాసంలో జరిగిన సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న వివిధ సమస్యలను పార్టీ అధినేతకు బీఆర్ఎస్ నేతలు వివరించారు. గ్రామాల్లో పాలన కుంటుపడిందని, మెయింటెనెన్స్ లేక ట్రాక్టర్లు మూలనపడ్డాయని నేతలు చెప్పారు. సఫాయి కార్మికులకు జీతాలు ఇవ్వలేక పారిశుధ్యం పడకేసిందని తెలిపారు. అధికారంలోకి కోసం అలవిగాని హామీలు ఇచ్చి బూటకపు గ్యారంటీలతో వంచించిన కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని నేతలు చెప్పారు. బీఆర్ఎస్ తెచ్చిన పథకాలు అమలు చేయడం లేదని మండిపడుతున్నారని.. అలాగే రాష్ట్రంలోని పరిస్థితులపై కేసీఆర్‌కు నేతలు వివరించారు. అనంతరం కేసీఆర్ ఎంతో సహనంతో, ఓర్పుతో తీసుకున్న నిర్ణయాలు, కార్యాచరణను నేతలకు వివరించారు. వ్యవసాయంతో పాటు- సబ్బండ వర్గాలకు చేసిన సేవ మహోన్నతమైందని.. ప్రజలే కేంద్రకంగా, అభ్యున్నతే ధ్యేయంగా పని చేయడం బీఆర్ఎస్ పార్టీకే సాధ్యమన్నారు. తాము ఏం కోల్పోయామో ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అర్థమైందని.. తెలంగాణ అంటే ఇతరులకు పొలిటికల్ గేమ్.. బీఆర్ఎస్‌కు మాత్రం ఒక టాస్క్ అన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, బీఆర్ఎస్ హయాంలో మండు వేసవిలోనూ చెరువులు, కుంటలు మత్తళ్లు దుంకాయని.. కాంగ్రెస్ పాలనలో జీవాలకు నీళ్లు దొరకని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. నీళ్లందక ఎండిన వరి పంటలను పశువుల మేతకు వదిలేస్తున్న దయనీయ స్థితిపై కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అసమర్థత మూలంగానే రైతులకు ఈ దుస్థితి దాపురించిందని కేసీఆర్ వాపోయారు. పల్లె, పట్టణ ప్రగతితో దేశ రాష్ట్ర, గ్రామీణ ఆర్థిక ప్రగతికి పట్టు-గొమ్మలుగా పరిఢవిల్లిన పల్లెలు.. నేడు కనీస ఆదరణ లేక కునారిల్లుతుండడంపై ఆవేదన చెందారు. ఇవాళ రాష్ట్రం ఎక్కడబోతే మాకేంది.. ప్రజలు ఏమైతే మాకేంది అన్న తీరున స్వార్థ రాజకీయ, అధికారమే పరమావధిగా కాంగ్రెస్ నాయకులు పని చేస్తున్నారన్నారు. ఇదే తెలంగాణ ప్రజల పాలిట శాపంగా మారిందని, కొత్త రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నడిపినప్పుడు అన్నిరంగాల్లో అంధకార పరిస్థితులు.. ముఖ్యంగా విద్యుత్ రంగం పరిస్థితి అగమ్యగోచరంగా ఉండేదని.. కరెంటు- తక్కువైతే ఇతర రాష్ట్రాల గిడ్ తీసుకునే పరిస్థితి ఉందన్నారు. అలాంటి పరిస్థితుల్లో పట్టు-దలతో తొమ్మిదినెలల్లో నేషనల్ గ్రిడ్ నిర్మించుకొని.. రాష్ట్రాన్ని కరెంటు- కష్టాల నుంచి గటటెక్కించుకున్నామన్నారు. 24గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందుబాటు-లోకి తెచుకున్నామని గుర్తు చేశారు. ఇదంతా తెలంగాణ ప్రజలపట్ల ఉద్యమ పార్టీకి ఉన్న ప్రేమాభిమానంతోనే సాధ్యమన్నారు. 7మెగావాట్ల స్థాపిత విద్యుత్ సామర్థ్యాన్ని 20వేల మెగావాట్లకు పెంచుకున్నామని, దీనికి తోడు బీఆర్ఎస్ ప్రభుత్వ కృషితో అందుబాటు-లోకి 2400 మెగావాట్ల విద్యుత్ వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విద్యుత్‌ను ఎందుకు అందించలేకపోతుందో అర్థంకావడం లేదన్నారు. ఇది కేవలం అసమర్థతేనని తెలుస్తుందని.. తీసుకున్న ప్రతి నిర్ణయంతో ప్రజలతో చీత్కారాలకు గురవడమే కాకుండా ప్రజలకు మంచి చేయాలన్న సోయి ప్రభుత్వానికి లేకపోవడం శోచనీయమన్నారు. రైతులపట్ల ప్రేమ, వ్యవసాయంపై అవగాహన ఉంటే పాలనా ప్రాధాన్యతలు అర్థమవుతాయన్నారు. యంత్రాంగంపై పట్టు- సాధించి ప్రజా సంక్షేమంపై రాజీలేని పాలన అందించొచ్చన్నారు. సమావేశంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే విజయ్ భాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, చిటటెం రామ్మోహన్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజు, జైపాల్ యాదవ్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ ఆంజనేయ గౌడ్, హనుమంతు నాయుడు, గట్టు- యాదవ్ పాల్గొన్నారు.

## ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం

(మొదటి తరువాయి)

అధ్యక్షుడు మహింద రాజపక్స ఈ అవార్డును నెలకొల్పారు. గతంలో మాల్దీవుల అధ్యక్షుడు మౌమూన్ అబ్దుల్ గయూమ్, పాలస్తీనా నేత యాసర్ అరాఫత్ అందుకున్నారు. లంక అధ్యక్షుడు దిసనాయకే తనకు మిత్ర విభూషణ్ అవార్డును అందజేయడం గౌరవంగా భావిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఇది 140 కోట్ల మంది భారతీయులకు కూడా గర్వకారణమన్నారు. కొలంబోలోని ప్రెసిడెన్షియల్ సెక్రటేరియేట్‌లో జరిగిన కార్యక్రమంలో అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ప్రశంసా పత్రంతో పాటు రజత పతకాన్ని అందజేస్తారు. ఆ సిల్వర్ మెడల్‌లో 9 రకాల లంక ముత్యాలు ఉంటాయి. కమలం, విశ్వం, సూర్యుడు, చంద్రుడు, వరి కంకి గుర్తులు ఉన్నాయి. మెడల్‌పై ధర్మచక్రం.. బౌద్ధ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తుంది.

## తుదిదశకు మావోయిస్టుల ఏరివేత

(మొదటి తరువాయి)

పట్టు- నుంచి విముక్తి చేయడానికి బీజేపీ ప్రభుత్వం కట్టు-బడి ఉందని ఆయన చెప్పారు. గత మూడు నెలల్లో 521 మంది నక్సల్స్ లొంగిపోయారని, 2024లో మొత్తం 881 మంది నక్సల్స్ లొంగిపోయానని చెప్పారు. లొంగిపోయే వారికి జనజీవన స్రవంతిలోకి తీసుకుంటామని అమిత్ షా హామీ ఇచ్చారు. అదే విధంగా ఆయుధాలు చేతపట్టిన వారు భద్రత దళాలను ఎదుర్కుంటారని హెచ్చరించారు. బస్తర్ ఇకపై భయానికి చిహ్నం కాదని, భవిష్యత్తుకు చిహ్నమని అన్నారు. గతంలో రాజకీయ నాయకులు ఈ ప్రాంతాన్ని సందర్శించకుండా, అభివృద్ధిని అడ్డుకున్నారని ఆయన విమర్శించారు. ఇక్కడ నాయకులు ప్రసంగాలు చేయకుండా ఆపేవారు, ముఖ్యమంత్రి వెళ్లవద్దని చెబుతారు, కానీ ఇప్పుడు మేము 50,000 మంది ఆదివాసీ సోదరులు, సోదరీమణులతో రామనవమి, అష్టమిని జరుపుకుంటు-న్నామని ఆయన చెప్పారు. అమిత్ షా పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, ఉపముఖ్యమంత్రి విజయ్ వర్మ షా కూడా హాజరయ్యారు. క్యాబినెట్ మంత్రులు కేదార్ కశ్యప్, రాం విచార్ నేతమ్, బీజేపీ స్టేట్ ప్రెసిడెందట్ కిరణ్ సింగ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముందు అమిత్ షా దంతేవాడలోని మా దంతేశ్వరి ఆలయంలో ప్రార్థనలు చేశారు.

## వక్ఫ్ తరవాత క్రిష్టియన్లు టార్గెట్

(మొదటి తరువాయి)

అన్నారు. కాథలిక్ చర్చిలు దేశంలోనే అత్యధిక భూములు కలిగి ఉన్నాయని ఆర్ఎస్ఎస్ మౌత్‌పీస్ వెల్లడించిందని అన్నారు. వక్ఫ్ బిల్లుతో ముస్లింలపై దాడి జరుగుతుందని చెప్పాను. ఇప్పుడది భవిష్యత్తులో ఇతర మతాలను టార్గెట్ చేయడానికి మార్గం సుగమం చేస్తోంది. క్రిస్టియన్లను ఆర్ఎస్ఎస్ టార్గెట్ చేయడానికి ఎంతో సమయం పట్టకపోవచ్చు. అలాంటి దాడుల నుంచి మన ప్రజలను కాపాడుకోవాలంటే రాజ్యాంగం ఒక్కటే మార్గం. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మనందరి సమష్టి బాధ్యతని అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు-2025ని పార్లమెంట్ ఆమోదించింది. అయితే, ఆమోదం పొందినప్పటికీ దీనిపై రచ్చ ఆగడం లేదు. కాంగ్రెస్, ఇతర ఇండీ కూటమి పార్టీల నేతలు వక్ఫ్ బిల్లును ఛాలెంజ్ చేస్తూ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. ఈ వివాదాల నేపథ్యంలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. వక్ఫ్ తర్వాత ఆర్ఎస్ఎస్ కాథలిక్ చర్చిలను, క్రైస్తవ సమాజాన్ని టార్గెట్ చేయబోతోందని హెచ్చరించారు. ఆర్ఎస్ఎస్ వెబ్‌సైట్ వ్యాసంలో భారతదేశంలో కాథలిక్ సంస్థలకు 7 కోట్ల హెక్టార్ల భూమి ఉందని, అవి అతిపెద్ద ప్రభుత్వేతర భూ యజమానులుగా ఉన్నాయని పేర్కొందని రాహుల్ గాంధీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. వక్ఫ్ బిల్లు ఇప్పుడు ముస్లింలపై దాడి చేస్తుందని నేను చెప్పాను. కానీ భవిష్యత్తులో ఇతర వర్గాలను లక్ష్యంగా చేసుకోవడానికి ఇది ఒక ఉదాహరణ. కాథలిక్ సంస్థల కింద ఉన్న భూమిలో ఎక్కువ భాగాన్ని బ్రిటిష్ పాలనలో 1927 ఇండియన్ చర్చి చట్టం ద్వారా స్వాధీనం చేసుకుందని ఆరోపించింది. వలసవాద కాలంలో లీజుకు తీసుకున్న భూమిని ఇకపై చర్చి ఆస్తిగా గుర్తించబోమని పేర్కొన్న 1965 ప్రభుత్వం ఉత్తర్వులను ఉదహరించింది. అంతకుముందు వక్ఫ్ బిల్లు ముస్లిం హక్కుల్ని కాలరాస్తుందని కాంగ్రెస్ ఆరోపించింది. ఇదిలా ఉంటే, కేరళ కాథలిక్ బిషప్స్ కౌన్సిల్ వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలియజేయడం గమనార్హం.

## శ్రీరామనవమి వేడుకలకు అయోధ్య ముస్తాబు

(మొదటి తరువాయి)

సూర్య కిరణాలు దాదాపు నాలుగు నిమిషాల పాటు బాల రామయ్య నుదుటిపై పడనున్నాయి. ప్రత్యక్ష దైవంగా భావించే సూర్యనారాయణుడు తన కిరణాలతో బాలరామయ్యకు తిలకం దిద్దనున్నాడు. ఈ వేడుకను తిలకించేందుకు ట్రస్ట్ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఇక నవమి రోజు ఉదయం 9.30 గంటల నుంచి 10.30 గంటల వరకు అభిషేకం, ఉదయం 10.40 గంటల నుంచి 11.45గంటల మధ్య ఆరాధన కార్యక్రమాలు జరగనున్నట్లు ఆలయ ట్రస్ట్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా, ఏటా శ్రీరామనవమి రోజున రాముడి విగ్రహం నుదుటన సూర్య కిరణాలు ప్రసరించేలా అధికారులు ఆలయ నిర్మాణంలో ప్రత్యేక వ్యవస్థను రూపొందించారు. ఆలయం మూడో అంస్తు నుంచి గర్భగుడిలోని బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్య కిరణాలు పడేలా ఏర్పాట్లు చేశారు. ఇందు కోసం పరిమిత సంఖ్యలో పైపులు, కుంభాకార, పుటాకార కటకాలతో ఒక వ్యవస్థను రూపొందించారు. ఆలయ శిఖర భాగంలో సూర్యకాంతి గ్రహించేందుకు ఓ పరికరాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి పైపులోపలికి కాంతి ప్రసరించి తిలకంగా కనిపిస్తుంది. మూడున్నర నిమిషాల పాటు కనిపించే ఈ సూర్యకిరణాల తిలకం 58 మిల్లీ మీటర్ల పరిమాణంతో ఉంటుంది. ఇందులో రెండు నిమిషాలు పూర్తి స్థాయిలో తిలకంగా కనిపిస్తుంది.

## కాంగ్రెస్, బీఆర్ఎస్‌లది ఫెవికాల్ బంధం

(మొదటి తరువాయి)

ఆరోపించారు. చెన్నైలో ఆ రెండు పార్టీలూ ఒకే వేదిక పంచుకోవడంతోనే వారి మధ్య బంధం బయటపడిందని విమర్శనాస్త్రాలు సంధించారు. బీజేపీ అన్ని ఎన్నికల్లో విజయం సాధిస్తుండటంతో తమకు పుట్టగతులు ఉండవని కాంగ్రెస్, బీఆర్ఎస్ ఏకమవుతున్నాయని మండిపడ్డారు. గ్రాడ్యుయేట్, టీ-చర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు ఇద్దరూ కలిసి కుట్రలు చేశారని సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ పోటీ- చేయకుండా పరోక్షంగా మజ్లిస్ గెలిచేందుకు తోడ్పాటు- అందించారని మండిపడ్డారు. ఈ మూడు పార్టీల కుట్రా రాజకీయాలను ప్రజలు తిప్పికొడతారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన అంశం పెద్దగా ప్రయోజనం ఇవ్వకపోవడంతో భాష పేరుతో వైషమ్యాలు సృష్టిస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. దానికి కుట్రదారులుగా సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కేటీ-ఆర్ పనిచేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ-రేసింగ్ విషయంలో ఆరోపణలు చేసి అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ఆ అంశాలనే పక్కన పెట్టిందని ధ్వజమెత్తారు. వక్ఫ్ బోర్డు పేరుతో ఏళ్లపాటు- పేదల భూములు దోచుకున్నారని ఎంపీ లక్ష్మణ్ ఆరోపించారు.

## రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యం

(మొదటి తరువాయి)

ఏప్రిల్ 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు 'ఒకాసా ఎక్స్‌పో2025'కు సిఎం రేవంత్ హాజరుకానున్నారు. సిఎం రేవంత్ రెడ్డితో పాటు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ఇతర అధికారులు ఈ పర్యటనకు వెళుతున్నారు. సిఎం బృందం ఏయే కంపెనీల ప్రతినిధులతో భేటీ- కావాలన్న దానిపై అధికారులు ప్రణాళికలను రూపొందిస్తున్నారు. దీంతోపాటు- జపాన్‌లో జరిగే పలు ఒప్పందాలపై చర్చించడానికి అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. దాదాపు ఎనిమిది రోజుల పాటు- సిఎం రేవంత్‌రెడ్డి జపాన్ పర్యటనలో పాల్గొననున్నారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ ఆధారిత అభివృద్ధితో పాటు పెట్టు-బడులను రాష్ట్రానికి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటులో సాంకేతిక అభివృద్ధిని అధ్యయనం చేయడంతో పాటు- దాని అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వారిని కోరే అవకాశం ఉందని అధికారికవర్గాలు తెలిపాయి. మరోవైపు ఒసాకాలో జరిగే 'ఇండస్ట్రియల్ ఎక్స్ పో-2025'లో సిఎం రేవంత్ టీమ్ పాల్గొంటుంది. ఈసారి జపాన్ టూర్ వల్ల రాష్ట్రం ఆర్థిక అభివృద్ధి పెరగడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.

## అభివృద్ధిని అకాంక్షించే వారు బీజేపీకి ఓటేయ్యండి

(మొదటి తరువాయి)

చెప్పారు. శనివారం కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఇక అధికారంలో ఎవరు ఉన్నా మజ్లిస్‌కు హైదరాబాద్ రాసి ఇవ్వడం అలవాటుగా మారిందన్నారు. అందులో భాగంగానే ఈసారి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో ఎవరు ఉంటే వాళ్లతో అంటకాగి హైదరాబాద్‌ను దోచుకోవడం ఎంఐఎంకు పరిపాటి అయిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసారి ఎంఐఎం కోటలు బద్దలు కొడతామని స్పష్టం చేశారు. సంఖ్యాబలం ఉంటే బీజేపీనే గెలిచేదని.. సంఖ్యా బలం లేదు కాబట్టే ఓటింగ్ జరుగుతోందన్నారు. ఈ ఎన్నికల్లో 120 మంది ఓటర్లు ఆచితూచి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. మజ్లిస్ పార్టీని పెంచి పోషిస్తున్నాయని ఆరోపించారు. మజ్లిస్ పార్టీ కనుసైగలో ఈ రెండు పార్టీలు నడుస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రెండూ కూడా ఎంఐఎం పార్టీ అడుగులకు మడుగులు ఒత్తుతూ పెంచి పోషిస్తున్నాయన్నారు. మజ్లిస్‌కు ఓటేస్తే ప్రజలెవరూ కూడా క్షమించరని అన్నారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలపై ప్రజల్లో వ్యతిరేకత ఉందన్నారు. ఈసారి కచ్చితంగా హైదరాబాద్ నగరంలో బీజేపీ జెండా ఎగురవేస్తామని.. మేయర్ పీఠం మీద కూర్చోబోయేది భారతీయ జనతా పార్టీనే అని ధీమా వ్యక్తం చేశారు.

## రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం

(మొదటి తరువాయి)

కరేబియన్ ప్రతినిధుల సదస్సులో పార్క్ హయత్ లో పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. వీరితో పాటు శ్రీధర్ బాబు కూడా హాజరయ్యారు. ప్రభుత్వం తరఫున పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. వివిధ దేశాల ఉత్పత్తులపై అమెరికా సుంకాలు విధిస్తోందని చెప్పారు. పలు దేశాల పారిశ్రామికవేత్తలు భారత్ వైపు చూస్తున్నారని, పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. తెలంగాణ ఎంఎస్‌ఎంఈలు ప్రపంచస్థాయిలో సత్తా చాటేలా ప్రత్యేక పాలసీ ఉందని పేర్కొన్నారు. జహీరాబాద్ నిమ్జ్ లో పెట్టుబడులకు 6 అంతర్జాతీయ కంపెనీలు ముందుకొచ్చాయని, ఫుడ్ ప్రాసెసింగ్ ప్రోత్సహించి రైతులను వ్యాపారవేత్తలుగా మార్చుతామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. పరిశ్రమల ఏర్పాటు-కు తెలంగాణలో ఉన్న అనుకూలతలను వివరించి, ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల అధికార ప్రతినిధులను ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు-కున్న అనుకూలతలు, ప్రభుత్వం తరఫున పారిశ్రామికవేత్తలకు అందించే ప్రోత్సాహకాలను వివరించారు. వివిధ దేశాల ఉత్పత్తులపై సుంకాలను విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఒక రకంగా మనకు మేలే చేస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టు-బడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు భారత్ వైపే చూస్తున్నారన్నారు. ఈ పరిణామాన్ని అనుకూలంగా మార్చుకుని ఎక్కువ పెట్టు-బడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. తెలంగాణ ఎంఎస్‌ఎంఈలు ప్రపంచవ్యాప్తంగా సత్తా చాటేలా ప్రత్యేక పాలసీని తీసుకొచ్చామన్నారు. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. జహీరాబాద్ నిమ్జ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు 6 అంతర్జాతీయ స్థాయి సంస్థలు ముందుకొచ్చాయని, వీటిలో మూడు కొరియా కంపెనీలున్నాయని చెప్పారు. రాష్ట్రంలోని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు, పట్టణాల్లోనూ పరిశ్రమలు ఏర్పాటు- చేసేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నట్లు- తెలిపారు.

## తెలుగు పంచాంగం 6/4/2025,ఆదివారం



సూర్యోదయం & సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 6:10
సూర్యాస్తమయం: సాయంత్రం 6:27
తిథి
శుక్ల పక్ష నవమి: ఏప్రిల్ 5 సాయంత్రం 7:26 నుండి
శుక్ల పక్ష దశమి: ఏప్రిల్ 6 సాయంత్రం 7:23 నుండి ఏప్రిల్ 7 సాయంత్రం 7:03 వరకు
నక్షత్రం
పుష్యమి: ఉదయం 5:32 నుండి
ఆశ్లేష: ఏప్రిల్ 7 ఉదయం 6:24 వరకు
అశుభ సమయాలు (దోష కాలాలు)
రాహుకాలం: సాయంత్రం 4:54 నుండి 6:27 వరకు
యమగండం: మధ్యాహ్నం 12:19 నుండి 1:51 వరకు
దుర్ముహూర్తం:మధ్యాహ్నం 4:48 నుండి 5:36 వరకు
వర్జ్యం: మధ్యాహ్నం 3:50 నుండి సాయంత్రం 5:27 వరకు
శుభ సమయాలు (శుభ ముహూర్తాలు)
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:54 నుండి 12:43 వరకు
అమృతకాలం: మధ్యాహ్నం 3:50 నుండి సాయంత్రం 5:27 వరకు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:33 నుండి 5:21 వరకు

# విద్యాలయ భూములను అమ్మి రాష్ట్రం అప్పును తీర్చే స్థితికి దిగజారిన కాంగ్రెస్ ప్రభుత్వం...

పేద ముస్లింల అభివృద్ధికి మలుపు వక్ఫ్ బిల్లు ఆమోదం...
-బీజేపీ ,మోడీ ప్రభుత్వము పై కాంగ్రేస్ విపక్షాల విషపూరిత రాజకీయ ప్రచారాన్ని తిప్పి కొట్టండి
-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు...నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి...




**మహబూబాబాద్, ఏప్రిల్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)** మహబూబాబాద్ లో జిల్లా అధ్యక్షులు వల్లబ్ వెంకట్ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిధిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యాలయ భూములను అమ్మి రాష్ట్రం అప్పు తీర్చే స్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారిందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు అనేక రకాల హామీలు ఇచ్చి నెరవేర్చడం లో పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. రైతులను మహిళలను యువత ను విద్యార్థులను మోసం చేసిందని అన్నారు. అదేవిదంగా గత కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో జవాబుదారితనం, పారదర్శకత లోపించాయని అన్నారు. ముఖ్యంగా పేద ముస్లిం ల ప్రయోజనాలను దెబ్బతీసిందని అన్నారు. ఇప్పుడు మోడీ ప్రభుత్వంలో పార్లమెంట్ లో వక్ఫ్ బిల్లు ఆమోదం లభించడంతో వారి హక్కులకు భద్రత లభించినట్లయిందని అన్నారు. ఈ బిల్లుతో ఇప్పుడు సామజిక న్యాయం జరిగే ఓ ఆధునిక యుగంలోకి ప్రవేశస్తున్నామని, ప్రతీ పౌరుడి గౌరవానికి ప్రాధాన్యం ఇవ్వడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. కాంగ్రేస్ పార్టీ మరియు ఇతర విపక్షాలు దేశములో అస్థిరతను సృష్టించడానికి ప్రయత్నించినా, బీజేపీ పై మోడీ పైన విషం చిమ్మిన మైనార్టీ వర్గాలు వక్ఫ్ సవరణ బిల్లును స్వాగతించాయి. ఈ విషయాలను ప్రజలోకి తీసుక వెళ్ళాలి అని అన్నారు. మోడీ కేంద్ర ప్రభుత్వం సబుకా సాథ్ సబ్కా వికాస్ సబ్ కా విశ్వాస్ ఆధారముగా పనిచేస్తుందని అని అన్నారు . ఇదే మార్గంలో పయనిస్తూ బలమైన,అభివృద్ధి చెందిన భారత్ ను నిర్మిద్దామని అన్నారు. అదేవిదంగా ఈ నెల 6 నుండి సంస్థాగతంగా జరగబోయే పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని, పార్టీ జెండాను ఆవిష్కరించాలని పిలుపునిచ్చారు.నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాలని,రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వద్దకు తీసుకెళ్లాలని అన్నారు. అదేవిదంగా 6 నుండి 12 వరకు ప్రతీ ఇంటిపై బిజెపి జెండా ను ఎగురావేయాలని, సంస్థాగతంగా పార్టీని బలపర్చుకోవాలని, ప్రజలు బిజెపి ని కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో రామ్ చందర్ రావు, మహేష్, దేవిక, మురళి, శ్యామ్, గోవర్ధన్ రెడ్డి, అశోక్ వివిధ మండలాల అధ్యక్షులు జిల్లా కౌన్సిల్ మంబర్లు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## బాబూ జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి



**ఇబ్రహీపట్నం,ఏప్రిల్ 5( నీలగిరి ఎక్స్ ప్రెస్)** భారత మాజీ ఉప రాష్ట్రపతి డా. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ మంచాల మండల శాఖ అధ్యక్షులు నూకం రాజుముదిరాజ్ అధ్యక్షతన .. జగ్జీవన్ రావు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి పాల్గొని జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . భారతదేశానికి బాబూ జగ్జీవన్ రామ్ అందించిన సేవలు చాలా గొప్పవని అభివర్ణించారు. భారత మాజీ ఉప రాష్ట్రపతి డాక్టర్ బా అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం పోరాడారని తెలిపారు. వారి హక్కుల కోసం ఆయన జీవితాంతం సాగించిన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని లచ్చిరెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపిరంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు దన్నే బాషయ్య , జిల్లా కౌన్సిల్ సభ్యులు చివిరాల పాండు, సీనియర్ నాయకులు బిక్షపతి , ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు యాట రమేష్ ,వెంకట్ రెడ్డి , ఐలయ్య , పూర్ణచంద్ , అశోక్ , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శివ కుమార్ ను అభినంధించిన నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్...



**కల్వకుర్తి, ఏప్రిల్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ కు భారత ప్రభుత్వం,కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ అందించిన నేషనల్ యూత్ అవార్డు ను అభినందిస్తూ నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అభినంధించి, సన్మానించారు. కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ శివ కుమార్ కు ఈ అవార్డు రావడం చాలా గొప్ప విషయం అని రెండు తెలుగు రాష్ట్రాల్లో నుంచి మన నాగర్ కర్నూల్ జిల్లాకు ఈ అవార్డు రావడంతో నాగర్ కర్నూల్ జిల్లాకు మంచి పేరు సాధించాడు అని రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమలు చేసి యువతకు, సామజిక అభివృద్ధికి ముందడుగు వేయాలని సూచించారు.


## షాద్ నగర్ బైపాస్‌లో వాహన ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



**షాద్ నగర్, ఏప్రిల్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)** యమ్మి హోటల్ ముందు, అర్ధరాత్రి సుమారు 2 గంటల సమయంలో, షాద్ నగర్ బైపాస్‌లో గుర్తు తెలియని వాహనం ఢీకొనడం వల్ల ఒక వ్యక్తి మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన స్థానికంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. మృతదేహాన్ని షాద్ నగర్ ప్రభుత్వ ఆస్పత్రి మార్చరీలో భద్రపరచినట్లు అధికారులు తెలిపారు. మృతుని వివరాలు తెలియనందున, సమాచారం అందించగల వారిని షాద్ నగర్ పోలీసులను సంప్రదించాలని కోరుతున్నారు. సహాయం అందించగలవారు 8712567017 లేదా 8712663329 నంబర్లకు కాల్ చేసి, సబ్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర్‌తో మాట్లాడవచ్చు అని పోలీసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శప్రాయం

-ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి





**ఇబ్రహీపట్నం ఏప్రిల్ 05 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** దివంగత నేత బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి , ఇబ్రహీపట్నం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి తో కలిసి ఇబ్రహీపట్నంలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ....జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకోవాలి బాబూ జగ్జీవన్ రామ్‌ను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకెళ్లాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పిఎసిఎస్ చైర్మన్ పాండురంగ రెడ్డి , మాజీ జెడ్పిటిసి మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి.





**వనపర్తి,ఏప్రిల్ 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** వనపర్తి జిల్లా కేంద్రంలో శ్రీరామ థియేటర్ ఎదురుగా ఉన్న డ్రైనేజ్ కాలువలో పడి ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతిచెందినసంఘటనశనివారం చోటుచేసుకుంది.స్థానికుల సమాచారం మేరకు వనపర్తి జిల్లా కేంద్రం 20 వార్డ్ చెందిన శ్రీను 45 సంవత్సరాలు, కారు డ్రైవర్ గా గుర్తించారు.శనివారం సాయంత్రం డ్రైనేజ్ కాలువలో పడి ఉన్న మృతదేహాంని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మున్సిపల్ సిబ్బంది సహాయంతో వనపర్తి ప్రభుత్వ హాస్పిటల్ కు మృతదేహాన్ని తరలించారు.

## సభను విజయవంతం చేసిన మాజీ మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన జర్పుల దశరథ్ నాయక్





**కడ్తాల్, ఏప్రిల్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఈ నెల 3న తమ ఆహ్వానం మేరకు కడ్తాల్ మండలంలోని ముద్విన్, చరికొండ గ్రామపంచాయతీలలో పర్యటించి బోయిన్ గుట్ట తండాలో నిర్వహించిన సభను విజయవంతం చేసిన మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తో పాటు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డిని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మర్యాదపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. శనివారం వారి నివాసాల్లో కలిసి పూలబొక్కలు ఇచ్చి సన్మానించారు. వారి రాకతో కడ్తాల్ బిఆర్ఎస్ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం వచ్చిందని త్వరలోనే జరిగే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా ఏమిటో చాటుతామని తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ను వారు అభినందించారు సభను విజయవంతంగా నడిపించినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ ఎస్టీ కమిషనర్ రాంపాల్ నాయక్ మాజీ సర్పంచ్ లాల్కోట నర్సింహా గౌడ్, నాయకులు అంజి నాయక్, ఈశ్వర్ నాయక్ ,శ్రీను నాయక్, ప్రశాంత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి



**కల్వకుర్తి, ఏప్రిల్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కల్వకుర్తి పట్టణంలో సిఐటియు కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలు కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరశురాములు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ గొప్ప సామాజిక పోరాట నాయకుడని అన్నారు కార్మిక మంత్రిగా కార్మిక హక్కుల కోసం అనేక చట్టాలను తీసుకువచ్చిన మహానుభావుడని స్వాతంత్ర సమరయోధుడిగా పీడిత జన విముక్తి పోరాట సారధిగా పనిచేశారు అని అన్నారు ఏప్రిల్ మాసం అంత మహనీయుల మాసంగా కెవిపిఎస్ నిర్వహిస్తుందని వారు తెలిపారు గ్రామాలలో వివక్ష రూపాలను గుర్తించి ప్రతిఘటన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు పూలే అంబేద్కర్ జయంతుల సందర్భంగా జనజాతర నిర్వహించి సామాజిక అసమానతలు తొలగించడానికి కృషి చేయడం వల్ల మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం జరుగుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిలుక బాల్ రెడ్డి, శ్రీధర్ నాయకులు టి చెన్నయ్య, నాట్య మండల జిల్లా నాయకులు విజయ్ మరియు కళాకారులు పాల్గొన్నారు.

## ప్లీజ్..
## దాహం వేస్తుంది....
## కాసిన్ని మంచినీళ్లు ఇవ్వండి....!



వేసవికాలం వచ్చేసింది...
శ్రమ అనుకోకుండా..
మా కోసం మీ పిట్టగోడ మీదనో
డాబా మీదనో...
మీకు వీలైన ప్రదేశంలో కొన్ని నీళ్లు ఏర్పాటు చేస్తే తాగి ప్రాణాలు నిలుపుకుంటాము...!
ప్రొద్దున్నే మీ కంటే ముందే నిద్ర లేచి మీ కిటికీ లోంచో... మీ చెట్ల మీద నుండో మామ భాషల్లో కిచకిచ... కూ కూ... అని గుడ్ మార్నింగ్ లు...
కృతజ్ఞతలు చెబుతాము....!
వీలైతే కాసిన్ని గింజలు కూడా ఇవ్వగలరు...????

ఇట్లు...
మీ నేస్తాలు,
పావురం... పిట్ట... కోకిల... కాకి

## సాంప్రదాయ విత్తనాన్ని కాపాడుకోవాలి




సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ మండల చైర్మన్ శ్రీ సుఖేందర్ రెడ్డి

**కడ్తాల్,ఏప్రిల్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
స్థానిక సంప్రదాయ విత్తనాన్ని కాపాడుకుంటూనే, సుస్థిర వ్యవసాయాన్ని కొనసాగించే పద్ధతులను అన్వేషించాలనీ శాసన మండలి అధ్యక్షులు గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ నిర్వహిస్తున్న విత్తన పండుగ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ప్రస్తుతమున్న యువతని ఆకట్టుకోవాలనీ, వ్యవసాయంలో జీవనోపాధి, ఆరోగ్యంఉందని వాళ్లకు నమ్మకం కలిగిస్తేనే మనం వ్యవసాయానికి కాపాడుకోగలుగుతామని, దానికి స్వదేశీ పద్ధతులు, విత్తనము, స్వదేశీ అన్నది మంచిదనీ, అయితే ప్రపంచ పోటీనీ కూడా తట్టుకునేలా వ్యవసాయ విధానాలను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది అని ఆయన సూచించారు.విత్తనాలా స్టాల్స్ సందర్శించగా,లైబ్రరీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో, ఫార్మర్ కమిషన్ కేవిఎన్ రెడ్డి, సిజిఆర్ వ్యవస్థాపకులు లీల లక్ష్మారెడ్డి,సిజిఆర్ దొంతి నరసింహారెడ్డి, వ్యవసాయ నిపుణులు సునంద, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.
మమ్మల్ని సంప్రదించడానికి:
ఇమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909
మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

# భారతదేశ ఉత్పత్తులపై సుంకాలను ఆపాలి

### –సిపిఐ




**వనపర్తి,ఏప్రిల్ 05( నీలగిరి ఎక్స ప్రెస్):**
భారతదేశ ఉత్పత్తులపై అమెరికా విధిస్తున్న సుంకాలను బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ డిమాండ్ చేశారు. శనివారం వనపర్తి సిపిఐ ఆఫీసులో భాస్కర్ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ ప్రపంచంలో ఎంతో గొప్ప నాయకుడని చెబుతున్నారని, అధిక సుంకాలను ఆపమని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ను అడిగే ధైర్యం మోడీకి ఎందుకు లేదన్నారు.రూ. 50 లక్షల డాలర్ల గోల్డ్ కార్డు కొంటేనే అమెరికాలో శాశ్వతంగా ఉండొచ్చు అని చెబుతున్నారని ఇండియా నుంచి అమెరికాకు వెళ్లిన భారతీయులకు ఇది ఎంతో భారమన్నారు. దేశంలో వచ్చే మార్చి వరకు వామపక్ష తీవ్రవాదం లేకుండా చేస్తామని అమిత్ షా చెబుతున్నారని, రాజ్యాంగాన్ని ఉల్లంఘించి చత్తీస్గఢ్లో మావోయిస్టులను వేటాడి కాల్చివేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వేటిని పూర్తిగా అమలు చేయడం లేదన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రూ. 500 కి సిలిండర్, 200 యూనిట్ల వరకు కరెంట్ బిల్లు మాఫీ పాక్షికంగానే అమనవుతున్నాయన్నారు. పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. పూర్తిస్థాయిలో హామీలను అమలు చేయాలని, ప్రజల్లోవ్యతిరేకత పెరుగుతోందని చెబుతూ వస్తున్నామన్నారు. ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతుంటే మిత్రపక్షమైనప్పటికీ సిపిఐ ఎంతోకాలంచూస్తూ ఊరుకోలేదన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు, కార్యవర్గ సభ్యులు కళావతమ్మ , శ్రీరామ్, మోష, రమేష్ అబ్రహం గోపాలకృష్ణ, రవీందర్, శ్రీహరి నరసింహ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ నమూనా గృహాన్ని పరిశీలించిన కలెక్టర్,ఎమ్మెల్యే



**వనపర్తి,ఏప్రిల్ 05( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వనపర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణాన్ని శనివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలు అతి తక్కువ ఖర్చులో అత్యాధునిక హంగులతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని చేసుకోవచ్చునని వారు సూచించారు. వనపర్తిలో గృహ నిర్మాణ శాఖ అధికారులు నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ (నమూనా గృహాన్ని) సందర్శించి ఏమైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చు అని ఎమ్మెల్యే సూచించారు.వారితోపాటు డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## బిజెపి నాగర్కర్నూల్ జిల్లా వేముల నరేందర్ అధ్యక్షతన విస్తృత సమావేశాలు





**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 5 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ అధ్యక్షతన బిజెపి జిల్లా స్థాయి పదాధికారుల సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి మందగని శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధులు కట్టా సుధాకర్ రెడ్డి,దిలీప్ చారి ,మాజీ జిల్లా అధ్యక్షులు సుధాకర్ రావు ,బిజెపి రాష్ట్ర నాయకులు ,జిల్లా పదాధికారులు ,మండల అధ్యక్షులు ,వివిధ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు .తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఉద్యమ కార్యాచరణ రూపొందించి రైతులు మహిళలు యువత వివిధ వర్గాల సమస్యలపై ఉధృతంగా పోరాడాలని జిల్లా స్థాయి పదాధికారుల తసమావేశంలో తీర్మానించడం జరిగింది.

# మాజీ మంత్రి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసిన జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి





**కరీంనగర్,ఏప్రిల్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనేందుకు తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులతో కలిసి జగిత్యాలకు వెళ్లడం జరిగింది. అయితే రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సభ ముగిసిన అనంతరం మాజీ మంత్రి, ఎమ్మెల్సీ తాడిపర్తి జీవన్ రెడ్డి ఆహ్వానం మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని "ఇందిరా భవన్" (జీవన్ రెడ్డి నివాసం ఉండే ఇంటి పేరు) కు వెళ్ళి తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గతంలో ఉమ్మడి రాష్ట్రంలో అమలులో ఉన్న ఆర్వోఆర్ చట్టం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసిన ఆర్వోఆర్ చట్టంతో పాటు రాష్ట్రంలో ప్రస్తుత ప్రజా ప్రభుత్వం అమల్లోకి తీసుకువస్తున్న భూ భారతి చట్టం మంచి చెడులతో పాటు భూ భారతి చట్టం అనివార్యత, గతంలో జరిగిన లాభనష్టాలు, ప్రస్తుత చట్టము తో రైతులకు జరిగే మేలుపై జీవన్ రెడ్డి తో సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో ఉన్న భూ సమస్యలు, పరిష్కార మార్గాలపై మాకు పలు సూచనలు చేశారు. అలాగే స్వయంగా న్యాయవాది అయిన జీవన్ రెడ్డి రాష్ట్రంలో భూ సమస్యలతో పాటు భూ చట్టాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉన్నారనేది సుస్పష్టం. పెద్దలు జీవన్ రెడ్డి నివాసానికి సుమారు రాత్రి 8.30 గంటల సమయంలోమా జేఏసీ బృందంతో వెళ్లడం జరిగింది.తనకు ఇష్టమైన ఇందిరా భవన్ లోని చెక్క కుర్చీపై కూర్చొని ఆ రాత్రి కూడా ఏదో ఒక సమస్యతో తన ఇంటికి వస్తున్న ప్రజలను కలుస్తున్నారంటే అతని కమిట్మెంట్ వేరే లెవెల్ అని అర్థమైంది. నెరసిన జుట్టు, పాలపొంగులాంటి బట్టలు, చెక్కు చెదరని నవ్వు, కల్లాకపటమెరుగని మాటలతో ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల్లో తాడిపర్తి జీవన్ రెడ్డిగా కాకుండా జగిత్యాల జీవన్ రెడ్డి గా ప్రాచుర్యం పొందిన జీవన్ రెడ్డి నేటి తరానికి ఎంతో స్ఫూర్తి దాయకమని చెప్పాలి.
పలు భూ సమస్యలపై సూచనలు, తన అనుభవాలను మాతో పంచుకోవడంతో పాటు తమను ఆహ్వానించి తన విలువైన సమయాన్ని మాకు వెచ్చించినందుకు జగిత్యాల జీవన్ రెడ్డి కి కృతజ్ఞతలు, అభినందనలు అని అన్నారు.

## అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి...

-బాబుజగ్జీవన్ రామ్‌కు డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ ఘననివాళి...



**హైదరాబాద్,ఏప్రిల్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
స్వాతంత్ర్య సమరయోధులు, అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, సామాజిక సమానత్వం, అస్పృశ్యత నిర్మూలన కోసం అవిశ్రాంత పోరాటం చేసిన భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా సిద్దిపేటలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.రామకృష్ణ , టీజీటీఏ రాష్ట్ర అధ్యక్షులు రాములు, అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, సరిత, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# కొత్తూరు కి కొత్త కళ

-రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి
-సెంట్రల్ (బటర్ఫ్లై) లైటింగ్ ప్రారంభించిన
-షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
-త్వరలో రైల్వే బ్రిడ్జి పై కూడా లైటింగ్ ఏర్పాటు చేస్తాం



**కొత్తూరు, ఏప్రిల్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కొత్తూరు మున్సిపాలిటీకి కొత్త కళ వచ్చిందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.శనివారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో పాత జాతీయ రహదారి పునర్నిర్మాణం కింద ఏర్పాటు చేసిన బట్టర్ ఫ్లై నమూనాలో విద్యుత్ దీపాల వ్యవస్థను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు జే సుదర్శన్ గౌడ్, దేవేందర్ యాదవ్,మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి,వీరమోని దేవేందర్ ముదిరాజ్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో రాజకీయాల కతీతంగా అభివృద్ధి పదంలో ముందుకు సాగుతున్నామన్నారు. మున్సిపాలిటీలలో ఆధునిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడిగా పనిచేస్తోంది అని అన్నారు.రహదారుల పునర్నిర్మాణం,శుభ్రత,రాత్రివేళలలో భద్రత వంటి అంశాల్లో దీపాల వ్యవస్థ కీలక పాత్ర పోషించనుంది అని తెలిపారు.పాత రహదారి ఆధునీకరణతో రాకపోకలకు గణనీయమైన సౌలభ్యం ఏర్పడుతుందని, దీని ద్వారా అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని అన్నారు.త్వరలో రైల్వే బ్రిడ్జిపై కూడా లైటింగ్ ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవి,కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, చంద్రకళ రాజేందర్ గౌడ్,కర్రోల్ల సురేందర్,మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్,మాజీ సర్పంచ్ జెనీగే జగన్,మ్యాదరి శ్రీను,ఎమ్మె సత్తయ్య,కమ్మరి జనార్దన్ చారి,యువ నాయకుడు నవీన్ చారి, బ్యాగరి యాదయ్య,చిలకమర్రి నరసింహ,గోవింద్ రెడ్డి,పాశం కృష్ణ,లింగారం సురేష్ గౌడ్,ఎర్రోళ్ల జగన్,గోవిందు నాయక్,విజయపాల్ రెడ్డి,జగన్ గౌడ్,హసేన్,రామకృష్ణ, నరసింహ గౌడ్,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,పార్టీ నాయకులు, గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కళ్యాణం చూద్దాం రండి





**కల్వకుర్తి, ఏప్రిల్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ రాష్ట్రంలో రెండవ భద్రాచలంగా పిలువబడే క్షేత్రం సిరుసనగండ్ల సీతారాముల ఆలయం%ౌ కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని సిరుసనగండ్ల సీతా రాముల వారి జాతర ఘనంగా జరుగనున్నది.. ఆదివారం శ్రీరామ నవమి సందర్భంగా ఉదయం సీతారాముల వారి కళ్యాణం అంగ రంగ వైభవంగా జరుగుతుంది.కళ్యాణానికి అచ్చంపేట,కల్వకుర్తి ఎమ్మెల్యేలు వంశీ కృష్ణ,కసిరెడ్డి నారాయణరెడ్డి,ప్రజా ప్రతినిధులు హాజరుకానున్నారు.6 తేదీ నుంచి 11 వ తేదీ వరకు జాతర జరుగుతుంది అని,ఆదివారం నాడు శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. 9వ తేదీన శ్రీరాముని పెద్ద రథం బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతాయని,చుట్టూ ప్రక్క గ్రామాల ప్రజలు కాకుండా,వివిధ జిల్లాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారని ఆలయ పూజారి లక్ష్మణ్ తెలిపారు. కళ్యాణం రోజు స్వామి వారి తలంబ్రాలు చూడటానికి రెండు కండ్లు చాలవని,మహిమగల స్వామి ఆలయానికి చాలా ప్రాముఖ్యత ఉందని అయ్యగారు తెలిపారు. స్వామి వారికి మొక్కితే చాలు కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం అని అన్నారు.ప్రతి సంవత్సరం స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి అని తెలిపారు.

## దేశద్రోహులపై చర్యలు తీసుకోవాలి



**కల్వకుర్తి, ఏప్రిల్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి పట్టణంలో శుక్రవారం రోజు నిర్వహించిన ముస్లిం జేఏసీ ర్యాలీలో కొందరు ముష్కరులు హిందుస్థాన్ ముర్దాబాద్ అంటూ భారత ప్రధాని నరేంద్ర మోడీ గారిని తీవ్రమైన పదజాలంతో దూషిస్తూ నానా బూతులు తిడుతూ భారత రాజ్యాంగం కల్పించిన నిరసన ర్యాలీ హక్కుని కాలరాయడమే కాకుండా దేశ వ్యతిరేక చర్యలకు పాల్పడ్డ వారిపై సుమోటోగా కేసు నమోదు చేయాలని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కల్వకుర్తి DSP వెంకటేశ్వర్లు గారికి భారతీయ జనతా పార్టీ కల్వకుర్తి శాఖ ఫిర్యాదు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గుర్రాల రాం భూపాల్ రెడ్డి, ధన్నోజ్ బాబీ దేవ్, దుర్గాప్రసాద్, నీరటి రాఘవేంద్ర గౌడ్, శేఖర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి,బాలాగౌడ్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజుకు వినతిపత్రం సమర్పించిన గిరిజనులు.




**హైదరాబాద్, ఏప్రిల్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం వీరారెడ్డి పల్లి లంబాడీ తండా వాసులు శనివారం రాత్రి కలిసి వినతిపత్రం సమర్పించారు.తమ తండాకు చెందిన పోతులవారి కుంటకు ఎస్ఆర్ఎస్పీ నీళ్లను సరఫరా చేయాల్సిందిగా కోరారు.తమ తండాకు కొంత దూరం నుంచి పోతున్న ఎస్ఆర్ఎస్పీ కాలువ నుంచి సిమెంట్ పైప్ లైన్ నిర్మాణం చేయించి కుంటను నింపి బీడు భూములకు సాగునీరు అందించి ఆదుకోవలసిందిగా గిరిజనులు విజ్ఞప్తి చేయగా, ఎంపీ వద్దిరాజు సానుకూలంగా స్పందించారు. ఎంపీ రవిచంద్రను కలిసి వారిలో మాజీ సర్పంచ్ ధరావత్ వీరా నాయక్,బానోతు రామన్న, అజ్మీరా శ్రీను, పీక్యా రాజు, హనుమ, భోజ్య, సుమన్, నరేష్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**తలకొండపల్లి, ఏప్రిల్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. స్వాతంత్ర సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా, అణగారిన వర్గాల సంక్షేమం కోసం పాటుపడిన నాయకుడిగా ఆయన చేసిన సేవలను నేతలు కొనియాడారు. సమానత్వం, కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమానత్వ దినోత్సవం సందర్భంగా, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం, సాధికారత కోసం పునరంకితమవుతామని కాంగ్రెస్ నాయకులు ప్రతిజ్ఞ చేశారు. ఈ వేడుకల్లో సమానత్వం, సమాజంలో సమగ్రతను ప్రోత్సహించే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాట నరసింహా, మోహన్ రెడ్డి,అంజయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**ఉప్పల్, ఏప్రిల్ 5 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ లో స్వాతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త దేశ మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసిన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి మరియు పత్తి కుమార్ మాట్లాడుతూ దేశంలో బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధించడంలో అందరూ కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ సలహాదారులు పీజీ సుదర్శన్ ,సినీ నాయకులు సీతారాం రెడ్డి ,ముసలి శ్రీనివాసరెడ్డి ,ధనపాల్ రెడ్డి ,కప్పరా సాయి మనోహర్ ,నెమలి అనిల్ ,గట్టన్న ,పోలిపాక అంజయ్య ,జమీల బేగం ,ఉమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్, కేటీఆర్ తదితర ప్రముఖులతో ఎంపీ వద్దిరాజు





**హైదరాబాద్, ఏప్రిల్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) రజతోత్సవం ఈనెల 27వతేదీన జరుగనున్న భారీ బహిరంగ సభ నేపథ్యంలో పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన ఖమ్మం, నల్లగొండ, మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాల పార్టీ ముఖ్య నాయకులతో శనివారం సన్నాహక సమావేశం జరిగింది. కేసీఆర్ ఎర్రవెల్లి నివాసంలో జరిగిన ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, గుంతకండ్ల జగదీష్ రెడ్డి, వీ.శ్రీనివాస్ గౌడ్, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీలు జోగినపల్లి సంతోష్ కుమార్, రావుల చంద్రశేఖరరెడ్డి, బడుగుల లింగయ్య యాదవ్,మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, వనమా వెంకటేశ్వరరావు తదితర ప్రముఖులతో కలిసి హాజరయ్యారు.అలాగే ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్ రెడ్డి, రేగా కాంతారావు, బానోతు మదన్ లాల్, మెచ్చా నాగేశ్వరరావు, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,కంచర్ల భూపాల్ రెడ్డి,బానోతు హరిప్రియ హరిసింగ్ నాయక్, ఖమ్మం మాజీ జేడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయంలో మినరల్ వాటర్ ప్లాంట్ కోసం భూమి పూజ చేసిన సుంకిరెడ్డి




**ఊర్కొండ పేట, ఏప్రిల్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఊర్కొండ పేటలో ప్రసిద్ధ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ మరియు టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన భూమి పూజ నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఆలయ కమిటీ విజ్ఞప్తిని ప్రత్యక్షంగా స్పందించి భక్తుల సౌకర్యార్థం రక్షిత త్రాగునీటి అందుబాటు కోసం రూ. 5 లక్షల వ్యయంతో బోరు మోటార్ సహా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన సహకారాన్ని అందించడం చాలా ఆనందదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమం భక్తులకు మరింత సౌకర్యవంతమైన అనుభవాన్ని అందించడమే లక్ష్యంగా ఉందని ఆయన పేర్కొన్నారు. అతిథులుగా విచ్చేసిన దేవాలయ పాలకమండలి సభ్యులు, చైర్మన్ సత్యనారాయణ రెడ్డి తదితరులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ, భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు స్వామివారి ఆశీర్వాదం కోరారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు, వీరిలో ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి, ఊర్కొండ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నిఖిల్ రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, ఇతర నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు మరియు ఆలయ అర్చకులు తదితరులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం



– కుటుంబ సమేతంగా హాజరైన వ్యవసాయ కమిషన్ సభ్యుడు కేవీయన్ రెడ్డి





**చారకొండ, ఏప్రిల్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండల పరిధిలోని సిరసనగండ్ల గ్రామంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. జిల్లాలో "రెండవ భద్రాచలం"గా పేరొందిన ఈ దేవాలయంలో మాసి తిరునాళ్లలో భాగంగా జరిగే ఈ కల్యాణోత్సవం భక్తులతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ కమిషన్ సభ్యుడు కె. వి. యన్. రెడ్డి కుటుంబ సమేతంగా విచ్చేసి శ్రీ సీతారాముల కల్యాణ దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు, నిర్వాహకులతో మాట్లాడుతూ "కల్యాణానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలి. అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా జరగాలి" అంటూ సూచనలు చేశారు. ఈ వేడుకలో కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ దేశినేని పండిత్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ వెంకట్ గౌడ్, చారకొండ మండలాధ్యక్షుడు బలరాం, మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, నాయకులు గణేష్, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రావ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన గ్రంథాలయ చైర్మన్ రాజేందర్



**అచ్చంపేట,ఏప్రిల్ 5 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అచ్చంపేట పట్టణ కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త దేశ మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూలు జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసము ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గొల్లపాటి శ్రీనివాసులు, మార్కెటింగ్ కమిటీ చైర్ పర్సన్ అంతటి రజిత మల్లేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతల రాజగోపాల్ మరియు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్.బాబు జగ్జీవన్ రామ్ వేషధారణలో ఆమనగల్లు పట్టణానికి చెందిన విద్యార్థి విడియాల సాయి నిహాస్.

## జగ్జీవన్ రామ్ కు ఉప్పు సత్యనారాయణ ఘన నివాళి...




**హైదరాబాద్, ఏప్రిల్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
స్వర్గీయ, దివంగత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ప్రముఖ సంఘ సేవకులు ఉప్పు సత్యనారాయణ ఘనంగా నివాళులు అర్పించారు. బషీర్ బాగ్ లోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాలకు చెందిన బాబు జగ్జీవన్ రామ్ 50 సంవత్సరాలు పాటు పార్లమెంటుకు ఎన్నికై చరిత్ర సృష్టించారని అన్నారు. అట్టడుగు అణగారిన వర్గాలను పైకి తీసుకురావడానికి జగ్జీవన్ రామ్ చేసిన కృషి మరువలేనిది అన్నారు. జగ్జీవన్ రామ్ తనయ మీరా కుమారి స్పీకర్ గా ఉన్నప్పుడు ప్రత్యేక తెలంగాణ బిల్లును ఆమోదించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తెలంగాణకు ప్రజలు తెలంగాణకు జగ్జీవన్ రామ్ కుటుంబీకులు చేసిన మేలును మనం ఏనాడు మర్చిపోలేమని ఉప్పు సత్యనారాయణ అన్నారు.

## ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**దేవరకొండ,ఏప్రిల్ 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రధాన కార్యక్రమం స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో నిర్వహించగా, అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్వీటీ, మాజీ కౌన్సిలర్ జయ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం అధ్యక్షుడు ఎన్వీటీ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ సమానత్వం కోసం పోరాటం చేసిన గొప్ప నాయకుడని, చిన్నతనంలో వివక్షను ఎదుర్కొన్నప్పటికీ ఉద్యమాలకు ఆకర్షితులై, సమాజంలో మార్పు కోసం కృషి చేసిన మహనీయుడని వివరించారు. బాపూజీగా ప్రసిద్ధి చెందిన ఆయన భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించడంతో పాటు, వివిధ శాఖల్లో కేంద్ర క్యాబినెట్ మంత్రిగా దాదాపు 30 సంవత్సరాల పాటు పనిచేశారు. ఇలాంటి మహనీయుల ఆశయాలకు అనుగుణంగా యువత ముందుకు రావాలని ఆయన పేర్కొన్నారు. వేడుకలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, భాస్కర్ రెడ్డి, తాళ్ల సురేష్, ఎండి ఖాజా, వేణుగోపాల చారి, శ్రీనివాస్ యాదవ్, జగదీశ్వర చారి, మాకం మహేష్ తదితరులు పాల్గొన్నారు. క్రీడాకారులు, కళాకారులు కూడ ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా అలంకరించారు.

## ఘనంగా బాబు జాగ్జీవన్ రామ్ 117వ జయంతి



**ఆమనగల్, ఏప్రిల్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆమనగల్ పట్టణ కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో భారత దేశ మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జాగ్జీవన్ రామ్ 117వ జయంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. సమాజం కోసం పాటుపడిన బడుగు, బలహీన వర్గాలనేత బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన ఆదర్శ నేత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వస్పుల జంగయ్య, ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కృష్ణ నాయక్, అబ్దుల్ ఖాదర్, అలిమ్, సోషల్ మీడియా దేవరసెట్టి మహేష్, కాంగ్రెస్ నాయకుడు శ్రీను నాయక్, ఎన్ఎస్యూఐ ఫరీద్, ఎంగలి ప్రసాద్, ఖాదర్ ఖాద్రి, పులికంటి మైసయ్య, వాటర్ బాబా, గాజుల సురేష్, కిషన్, రఫీ, మోహిన్, అబేద్, సలీం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**వెల్దండ,ఏప్రిల్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలో స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రసంగించిన వెల్దండ సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, బాబూ జగ్జీవన్ రామ్ సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు అని పేర్కొన్నారు. 1908లో బీహార్ రాష్ట్రంలోని చంద్వా గ్రామంలో దళిత కుటుంబంలో జన్మించిన జగ్జీవన్ రామ్, స్వాతంత్ర్య పోరాటంలో ప్రధాన పాత్ర పోషించారని, వివిధ శాఖల్లో మంత్రి పదవులు చేపట్టి దేశానికి సేవలందించారని, దేశ ఉప ప్రధానిగా పనిచేసిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. జయంతి వేడుకలో అనేక మంది ప్రముఖులు, నాయకులు, సాహితీవేత్తలు పాల్గొన్నారు. మాజీ ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్, సేవాదళ్ ఉపాధ్యక్షుడు కొయ్యల పుల్లయ్య, వైస్ ఎంపీపీ గోపాల్ నాయక్, పరమేష్ రెడ్డి, ఈదులపల్లి అనిల్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలను స్మరించుకున్నారు.